జయ జయహే తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. - సాక్షి నెట్‌వర్క్


మహబూబాబాద్: అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు రాంచంద్రునాయక్, మురళీనాయక్


మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు


మహబూబాబాద్: జెండా వందనం చేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, నాయకులు


కురవి: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..


తొర్రూరు: కోర్టులో జెండా వందనం చేస్తున్న జడ్జి ధీరజ్‌కుమార్


కేసముద్రం: జెండా వందనం చేస్తున్న కమిషనర్ ప్రసన్నరాణి


కురవి: సీరోలు మండల కేంద్రంలో..


మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


పెద్దవంగర: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మహేందర్


చిన్నగూడూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..


దంతాలపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు సునీల్ కుమార్


గార్ల: అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు


కొత్తగూడ: జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రాజు


బయ్యారం: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగరాజు


డోర్నకల్: మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ..


మరిపెడ రూరల్: గిరిపురంలో..


గూడూరు: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ నాగభవాని


నర్సింహులపేట: జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై సురేష్


నెల్లికుదురు: తహసీల్ కార్యాలయంలో..


మహబూబాబాద్: టీఎన్జీఓఎస్ భవనంలో..

క్లుప్తంగా

జేఈఈ అడ్వాన్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థులు


సోనియా


శశికిరణ్

కురవి: మండల కేంద్రం శివారు తులిస్యా తండా జీపీ పరిధిలోని లచ్చిరాం తండాకు చెందిన బోడ శశికిరణ్ సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆలిండియా ఎస్టీ కేటగిరిలో 637వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటుకున్నాడు. మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కాలేజికి చెందిన గుగులోత్ సోనియా అనే విద్యార్థినికి జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆలిండియా ఎస్టీ కేటగిరిలో 63వ ర్యాంకు సాధించింది.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన



తొర్రూరు: సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో తొర్రూరుకు చెందిన మువ్వా డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ఆకట్టుకున్నారు. అన్నమాచార్య జయంతిని పురస్కరించుకుని భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తాజాగా తిరుపతిలో సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన చిన్నారులను, గురువు రాజేందర్‌ను నిర్వాహకులు జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు.

ప్రొటోకాల్‌పై వాగ్వాదం

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఏర్పాటు చేసిన వేదికపై ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కూర్చున్నారు. వేడుకలకు కొంత ఆలస్యంగా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరై వేదిక పక్కన ఏర్పాటు చేసిన గ్యాలరీలో కూర్చున్నారు. ప్రభుత్వ విప్ ప్రసంగం అయిన తర్వాత రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లు, ఎస్‌ఎస్‌సీ టాపర్స్ సన్మానం విప్‌తో చేయించారు. కాగా కాంగ్రెస్ నాయకులు రామరాజు శంతన్, రాములు, వీరన్న, కృష్ణ మూర్తితోపాలు పలువురు కనీసం ఎమ్మెల్యే పేరు కూడా చెప్పక పోవడం దారుణమని అధికారులతో వాగ్వాదం చేశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో నాయకులు శాంతించారు.

షార్ట్ సర్క్యూట్‌తో ప్లైవుడ్ షాపు దగ్ధం

మహబూబాబాద్ రూరల్: షార్ట్ సర్క్యూట్‌తో ప్లైవుడ్ గ్లాస్ ఐరన్ హార్డ్ వేర్ షాపు దగ్ధమైన సంఘటన జిల్లా కేంద్రంలో ఆదివారం అర్ధ రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మానుకోట మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన గుంటోజు రామాచారి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్లైవుడ్స్, గ్లాస్ అండ్ ఐరన్ హార్డ్ వేర్ షాపు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగా ఆదివారం రాత్రి రామాచారి తన షాపునకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి షాపు నుంచి పొగలతో కూడిన మంటలు వస్తున్నాయని స్థానికులు పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో బాధితుడికి రూ.35లక్షల మేరకు ఆస్తినష్టం సంభవించింది. జరిగిన ఘటనపై మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు.

కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

గార్ల: గార్ల పెద్దచెరువు శిఖం భూమిని ఆక్రమించుకొని పట్టాలు చేయించుకున్న వారిపై జిల్లా రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. సోమవారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి అలువాల సత్యవతి, ఈశ్వర్‌లింగం, పెద్ద వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్, చింత ఎల్లయ్య, లోకేశ్వరరావు, మౌనిక, బాబు, మౌలానా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సన్మానం

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సీరోలు ఎంఈఓ ఇస్లావత్ లచ్చిరాంనాయక్ సోమవారం సన్మానించారు.

చిన్నగూడూరు: పది ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థిని వాంకుడోత్ దేవిప్రియ 567 మార్కులు సాధించి టాపర్‌గా నిలువగా, తృతీయ స్థానంలో భూక్యా సమత(562), నాలుగో స్థానంలో ఎస్.రేష్మిత(561) నిలిచారు. సోమవారం జిల్లా కేంద్రంలో విద్యార్థినులను ఎమ్మెల్యేలు రాంచంద్రునాయక్, మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌ల చేతులమీదుగా అవార్డులను అందుకున్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు: ప్రజాసమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలో పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా శివారు బొమ్మాయికుంట వద్ద నల్లాల బావి నుంచి మండల పరిషత్ కార్యాలయంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు నీరందించడానికి పనులు పూర్తయిన పైపులైన్‌ను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ. 14లక్షలు మంజూరు చేయించానన్నారు. కాంట్రాక్ట్ పనులు తీసుకున్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ వీరస్వామి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, జిల్లా నాయకులు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలునాయక్, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు గౌడ్ పాల్గొన్నారు.


గూడూరు: పైపులైన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు చేయూత

మహబూబాబాద్ రూరల్: పేద ప్రజల సొంతింటి కల సహకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని మాధవపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సోమవారం పట్టాలు పంపిణీ చేసి ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడారు. అనంతరం ఓ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘుపతి రెడ్డి, హౌసింగ్ ఏఈ లాల్ సాబ్, తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ రావు, ఎంపీఓ పార్థసారథి పార్టీ అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, వెంకటరెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

8మంది నిందితుల రిమాండ్

మహబూబాబాద్ రూరల్: అటవీ శాఖ ప్లాంటేషన్ ధ్వంసం చేసిన ఘనటలో 8మందిని నిందితులను అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్ ఆదేశాల మేరకు సోమవారం రిమాండ్‌కు తరలించారు. జిల్లాలోని కొత్తగూడ రేంజ్ పరిధిలో గల పొగుళ్లపల్లి సెక్షన్ పరిధిలోని బొత్తావనిగూడెం బీట్ అటవీశాఖ ప్లాంటేషన్‌ను ధ్వంసం చేసిన ఘటనలో 8మందిపై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం నిందితులకు 15 రోజులు రిమాండ్‌కు తరలించాలని జడ్జి తీర్పు ఇవ్వగా పోలీసులు సబ్ జైలుకు తరలించారు.

ఇంటింటా ప్రచారం

తొర్రూరు రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.అరుణ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటా ప్రచారం చేశారు.

విత్తనాల ధర తగ్గించాలి

నెల్లికుదురు: జీలుగ విత్తనాల ధర తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కేబినెట్ మంత్రినవుతా..

● మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిచి అధికారంలోకి రాగానే తాను కేబినెట్ మంత్రినవుతానని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యాన నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక మాయమాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవకుండా అడ్డుకుంటామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోని వారంతా బీఆర్‌ఎస్‌లో చేరుతారని జోస్యం చెప్పారు. ఇప్పుడు తనను ఇబ్బంది పెట్టేవారిని బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి కేబినెట్ మంత్రి అయ్యాక వారికి సరైన సమాధానం చెబుతానని రెడ్యానాయక్ అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, బాలునాయక్, విద్యాసాగర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రెడ్యానాయక్

విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్/డోర్నకల్: డివిజన్ కేంద్రంలో ఈనెల 8న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్నపిలుపునిచ్చారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు ఓమ భిక్షపతి, బందు మహేందర్, కిరణ్, ఏల్లయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, భిక్షపతి, యాకాంతం, నర్సయ్య, నాగేశ్వర్‌రావు, రవి, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో సీపీఐ ప్రత్యేక పాత్ర


సభలో మాట్లాడుతున్న బి.విజయసారథి

నెహ్రూసెంటర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సీపీఐ పార్టీ ప్రత్యేక పాత్ర పోషించిందని, స్వరాష్ట్ర ఉద్యమంలో ముందుండి పోరాడిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మలి దశ తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో ముందుండి పోరాడిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ సభలో అజయ్‌సారధిరెడ్డి, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, తండ సందీప్, వెలుగు శ్రావణ్, ఎండి. ఫాతిమా పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అవసరం

తొర్రూరు: విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అవసరమని హెచ్‌ఆర్‌జేఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్‌లో కొనసాగుతున్న 'లిటిల్ లీడర్స్-లిటిల్ టీచర్స్' శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. విద్యా కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వీఎంఎఫ్ ప్రతినిధులతో కలిసి ఝాన్సీరెడ్డి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఎంఎఫ్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీంద్ర, సామాజిక వేత్త పరికిపండ్ల అశోక్, ప్రముఖులు డాక్టర్ సోమేశ్వరరావు, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, కందాడి అశోక్‌రెడ్డి, మేకల కుమార్, మంగళపల్లి రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఝాన్సీరెడ్డి

రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గార్ల: గూడ్స్ రైలు ఢీకొన్న ప్రమాదంలో ఓవ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం గార్ల రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాలిలావున్నాయి. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన జి.వెంకన్న నెమ్మదిగా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా నిలబడటంతో రైలు లోకోపైలెట్ గమనించి రైలును అతని దగ్గరకు తీసుకొచ్చి ఆపాడు. అప్పటికే రైలు నెమ్మదిగా ఢీకొనడంతో వెంకన్నకు చెవుకు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. రైల్వే ప్రయాణికులు తీవ్రగాయాలైన వెంకన్నను రైల్వే ప్లాట్‌ఫాంపైకి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్మీ జవాన్‌కు సన్మానం

గార్ల: భారత్ - పాకిస్తాన్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొని సోమవారం స్వగ్రామానికి వచ్చిన భారత ఆర్మీ జవాన్ బానోత్ కమలాకర్‌ను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భూక్యా రామ్‌కుమార్, రాజేందర్, జ్యోతీబాస్, బాలకృష్ణ, బుద్దుడు, నానేష్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామ సీపీఐ శాఖ కార్యదర్శిగా తండ సతీష్ సోమవారం ఎన్నుకున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారధిరెడ్డి తెలిపారు. సహాయ కార్యదర్శులుగా జుజ్జురి సాయి, ఏడెల్లి కృష్ణతోపాటు 16మంది కౌన్సిల్, 8మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విత్తన షాపులపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : రైతులకు విత్తనాలను అధిక ధరలకు విక్రయించే షాపులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మండలంలోని మాధవాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగూడూరు: భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహబూబ్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 9వ తేదీ వరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3న విస్సంపల్లిలో, 4న ఉగ్గంపల్లిలో, 5న జయ్యారంలో, 6న గుండంరాజుపల్లిలో, 9న చిన్నగూడూరు గ్రామాల్లో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేటినుంచి రెవెన్యూ సదస్సులు

డోర్నకల్: నేటినుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఇమ్మానియల్ తెలిపారు. 3న గుర్రాలకుంటతండా, బూరుగుపాడు, దుబ్బతండా, 4న కన్నెగుండ్ల, తొడేళ్లగూడెం, రావిగూడెం, మల్లాయికుంటతండా, 5న వెన్నారం, రాముతండా, ముల్కలపల్లి, 6న ఉయ్యాలవాడ, చాప్లాతండా, పెరుమాళ్లసంకీస, బొడ్రాయి తండా, జోగ్యాతండా, 9న డోర్నకల్, గొల్లచర్ల, కస్నాతండా, హూన్యాతండా, పాతదుబ్బతండా, కొత్తదుబ్బతండా, లంబ్యాతండా, 10న అమ్మపాలెం, బంజర, చిలుకోడు, ఫకీరాతండాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కారు, బైక్ ఢీ..

డోర్నకల్: స్థానిక బ్యాంక్ స్ట్రీట్‌లో సోమవారం కారు, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ప్రమాదంలో వాహనదారులకు ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రెండు వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

నర్సింహులపేట: 2025-26 విద్యా సంవత్సరానికి మండలంలోని హైస్కూళ్లు, యూపీఎస్‌లు, పీఎస్‌లకు సోమవారం ఎంఈఓ రామ్మోహన్‌రావు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల నమోదును పెంచాలని సూచించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణం చేపట్టాలి

దంతాలపల్లి: ఇటీవల ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే తమ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తహసీల్దారు సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమిపూజ కార్యక్రమం చేసి, ముగ్గు పోశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పాన్నోటి బాలాజీ, బోల్లు వీరన్న, నెమ్మతి యాకయ్య పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఉద్యమకారుడి నిరసన

కేసముద్రం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం ఎదుట మలిదశ ఉద్యమకారుడు, కళాకారుడు వంగాల అశోక్ తన కళ్లకు నల్లరిబ్బన్‌తో గంతలు కట్టుకుని సోమవారం నిరసన వ్యక్తం చేశాడు.

డీఐజీకి సన్మానం

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ జుగల్‌కిశోర్ పదేళ్ల క్రితం ఐపీఎస్ సాధించి ఒడిషా రాష్ట్రంలోని కటక్ ఎస్పీగా పనిచేస్తున్నాడు. ఇటీవల ఆయన డీఐజీగా పదోన్నతి పొందారు. సోమవారం స్వగ్రామమైన అంజనాపురం గ్రామానికి రావడంతో గ్రామస్తులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. సాయికుమార్, రాజు, వెంకన్న, సంపత్, మురళీ ఉన్నారు.

పీఈటీలు, పీడీలను నియమించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న పీఈటీలు, పీడీలను నియమించాలని జిల్లాకు చెందిన పీఈటీ, పీడీల అభ్యర్థులు బిక్కునాయక్, రాజశేఖర్ సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలల్లో ఎమ్మెల్యేలు రాంచంద్రునాయక్, భూక్య మురళీనాయక్, డీఈఓ ఏ.రవీందర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. అభ్యర్థులు రాఘు, అనిల్‌కుమార్, నరేష్, బాలు, శ్రీను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం గుర్తింపు

డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ పరిధిలోని ఆర్‌ఆర్ క్యాబిన్ సమీనంలో సుమారు 65 సంవత్సరాల వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు ఖమ్మంకు చెందిన అన్నం ఫౌండేషన్ సంస్థకు సమాచారం అందించారు. అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వృద్ధుడి మృతదేహాన్ని ఖమ్మం ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి మృతి

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామంకు చెందిన బాదావత్ రాజు(45) గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజుల క్రితం రాజు బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండటంతో అతిగా మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన గార్ల సీహెచ్‌సీ ఆసుపత్రికి తీసుకరాగా అప్పటికే మృతి చెందాడని వైద్యుడు తెలిపారు.

నాయకుల మధ్య తోపులాట

డోర్నకల్: రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా సోమవారం గాంధీ సెంటర్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు గొడవను నివారించే ప్రయత్నం చేశారు.